# ప్రజాశక్తి

బుధవారం 29 నవంబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

అభివాదం చేస్తున్న నేతలు

# అదే ఊపు ఉత్సాహం

- ఉర్రూతలూగించిన కళా ప్రదర్శనలు
- మోడీని సాగనంపాలనే పిలుపుతో ముగిసిన మహాధర్నా
- ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతల సంఘీభావం

కార్మికులు, కర్షకుల్లో అదే ఊపు...అదే ఉత్సాహం కొనసాగింది. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎపి కార్మిక సంఘాల ఐక్య వేదిక, ఎపి సంయుక్త కిసాన్‌మోర్చా సంయుక్త ఆధ్వర్యాన నగరంలోని జింఖానా గ్రౌండ్‌లో చేపట్టిన 48 గంటల మహాధర్నా మంగళవారం సాయంత్రం ముగిసింది. ప్రజా కంఠకపాలన సాగిస్తున్న మోడీని గద్దె దించడమే ధ్యేయంగా చేపట్టిన కార్మిక, కర్షక మహాధర్నా విజయవంతమైంది. నేతల ప్రసంగాలు, మధ్య మధ్యలో ఆట-పాట, సాంస్కృతిక కార్యక్రమాలతో సాయంత్రం వరకు సాగింది. భవిష్యత్తు లోనూ ఇదే ఐక్యతను కొనసాగించాలని మహాధర్నా పిలుపునిచ్చింది. ధర్నాలో పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు. మోడీని గద్దెదించాలని, కార్మిక, కర్షకుల ఐక్యత వర్ధిల్లాలంటూ నేతల ప్రసంగాలు సాగాయి. ఒకే వేదికపై సుమారు 50 సంఘాల సంఘాల నేతలు ఆసీనులు కావడం కళాకారులు విభిన్న కళారూపాలు ప్రదర్శించడం, జోష్ తీసుకొచ్చే రీతిలో ధూమ్ ధామ్ నిర్వహించడం శ్రమ జీవులకు అత్యంత ఉత్సాహాన్నిచ్చాయని పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహాధర్నాలో కార్మికులు, కర్షకుల మధ్య కుటుంబ వాతావరణం నెలకొంది. సుదూరం నుంచి కొంత మంది తమ కుటుంబాలతో సహా తరలిరావడం స్ఫూర్తినిచ్చింది.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

నున్నలో రూ.100 కోట్లతో

# విద్యుత్ వాహనాల పరిశ్రమ

- 'అవేరా'కు సిఎం జగన్ శంకుస్థాపన
- 2 వేల మందికిపై ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం : కలెక్టర్ డిల్లీరావు

**ప్రజాశక్తి - విజయవాడ :** విజయవాడ సమీపంలోని నున్న గ్రామం వద్ద రూ.100 కోట్లతో అవేరా సంస్థ విద్యుత్ వాహనాల పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అవేరా ఏఐ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.100 కోట్లతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ స్కూటర్ల తయారీ పరిశ్రమకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. విజయవాడలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమాన్ని సంబంధింత అధికారులు, అవేరా సంస్థ ప్రతినిధులతో కలిసి ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రస్తుతం అవేరా సంస్థ చేస్తున్న వార్షిక స్కూటర్ల ఉత్పత్తి 25 వేల నుంచి లక్షకు పెరగనుందన్నారు. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండువేల మందికిపైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. విజయవాడ సమీపంలో రూ.100 కోటకుపైగా పెట్టుబడులు పెట్టి విద్యుత్ స్కూటర్లు తయారీ పరిశ్రమను నెలకొల్పేందుకు అవేరా సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. వాహనాల వినియోగం నానాటికీ పెరిగిపోతున్న పరిస్థితుల్లో ట్రాఫిక్ రద్దీవల్ల వాతావరణ కాలుష్యాన్ని చవిచూస్తున్నామన్నారు. దీన్ని నివారించి భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాల్సిన అవసరముందని అన్నారు. విద్యుత్ వాహనాల వినియోగం వల్ల కాలుష్యాన్ని సాధ్యమైనంతవరకు నివారించగలుగుతామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూర్చే విద్యుత్ వాహనాలను అవేరా (మిగతా 6లో)

కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నెడ్‌క్యాప్ పీడీ జి.బుచ్చిరాజు, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వై.నాగిరెడ్డి, అవేరా సంస్థ ప్రతినిధులు ఎ.సత్య, ఎ.కష్ణ, సుబ్రహ్మణ్యం

# తాగునీటి శుద్ధికి ఫిల్టర్ బెడ్లు

- ఆరేళ్లుగా పెండింగ్‌లో ప్రతిపాదనలు
- తాజాగా రూ.5.74 కోట్లతో టెండర్లు ఆహ్వానం

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి**

గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి. జిల్లాలో పలు ప్రాంతాల్లో శుభ్రమైన నీటి సరఫరాకు ప్రతిపాదించిన ఫిల్టర్ బెడ్ల ఏర్పాటు ప్రక్రియ ఆరేళ్లుగా నిలిచిపోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఏడు మండలాల్లోని తాగునీటి పథకాలకు పిల్టర్‌బెడల ఏర్పాటు ప్రక్రియలో తాజాగా ఒకడుగు ముందుకు పడింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కనెక్టు ఆంధ్రా తదితర సంస్థలకు సంబంధించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ (సిఎస్‌ఆర్) ఫండ్స్, ఎంపి నిధులు మంజూరయ్యాయి. దీంతో పెడన నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, గుడివాడ నియోజవర్గంలోని నందివాడ, అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు, నాగాయలంక మండలాల్లో 38 ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు రూ.5 కోట్ల 74 లక్షల 78 వేలతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు టెండర్లు ఆహ్వానించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆక్వా పరిశ్రమ అభివృద్ధి చెందిన గ్రామాలు, సముద్రతీర ప్రాంతాల్లోని రక్షిత తాగునీటి పథకాల చెరువుల్లో నీరు కలుషితం అవుతోంది. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫిల్టర్ బెడ్లు పనిచేయడం లేదు. కొన్ని ప్రాంతాల్లో చెరువుల్లోని నీటినే కుళాయిలకు వదులుతున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు తాగేందుకు పనికిరావడం లేదు. పలు గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లలో నీటిని కొనుగోలు చేసి తాగుతున్నారు. ఇతర అవసరాలకు మాత్రమే కుళాయిల నీటిని వాడుతున్నారు. కొన్ని గ్రామాల్లో కుళాయి నీరు తాగిన పశువులు అనారోగ్యం బారిన పడుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఈక్రమంలోనే తాగునీటి పథకాలకు అనుసంధానంగా ఉండే పిల్టర్‌బెడ్లు మార్పుపై గత ప్రభుత్వ హయాంలోనే జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపారు. ప్రధానంగా ఆక్వా చెరువులతో భూగర్భ, తాగునీటి ట్యాంకుల్లో కలుషితం అయిన ప్రాంతాలు, సముద్రతీర ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకుల వద్ద ఆధునిక పిల్టర్ బెడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. గతంలో పెడన నియోజకవర్గంలో జడ్పీ నిధులతో ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినా అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవ్వకపోవడం, సమస్యపై ప్రజల నుంచి ఒత్తిడి పెరగడంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ (సిఎస్‌ఆర్) నిధులను బందరు ఎంపి బాలశౌరి సమకూర్చారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న సముద్రతీర ప్రాంతాలైన కోడూరు, నాగాయలంక, కృత్తివెన్ను మండలాలతోపాటు ఆక్వా చెరువులు విస్తరించిన నందివాడ, బంటుమిల్లి, పెడన, గూడూరు తదితర మండలాల్లోని 38 చెరువుల్లో ఈ ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచారు. సాధ్యమైనంత తర్వగా ఆయా గ్రామాల్లో ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేసి శుభ్రమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## శ్రద్ధాంజలి

జననం : 15-05-1943

మరణం : 19-11-2023

కీ॥శే॥ పాపినేని లక్ష్మీనారాయణ గారు
రిటైర్డ్ ఉపాధ్యాయులు
పెద్దకొమెర గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.

క్రమశిక్షణ, అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి అందరి మన్ననలు పొంది ఎందరో విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దిన కీ॥శే॥ పాపినేని లక్ష్మీనారాయణ గారి మరణానికి చింతిస్తూ...వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

కుమారులు - కోడళ్ళు : పాపినేని రవికృష్ణ - శ్రీలక్ష్మి
మనుమరాలు : రిధి  మనుమడు : శౌర్య
కుమార్తె - అల్లుడు : ఆళ్ళ వెంకట రమ - రామారావు
మనుమరాళ్లు: స్వాతి, నిఖిత

పెద్దకర్మ : 29-11-2023 బుధవారం పెద్దకొమెరలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

## రెండు వేర్వేరు కేసుల్లో ఏడున్నర కేజీల గంజాయి పట్టివేత

### ఐదుగురు వ్యక్తుల అరెస్టు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** రెండు వేర్వేరు కేసుల్లో మొత్తం ఏడున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 27వ తేదీ సాయంత్రం టూటౌన్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు రైల్వే అప్‌యార్డ్ వద్ద చిట్టినగర్‌కు చెందిన పిళ్ళా మోహన్‌రావు, పాత ఆర్‌ఆర్ పేటకు చెందిన షేక్ రిజ్వాన్‌లు గంజాయి అమ్ముతుండగా వారి వద్ద మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేశారు. ఈనెల 28వ తేదీ ఉదయం చిట్టినగర్ మిల్క్ ప్రాజెక్ట్ వద్ద పైలా గణేష్, భీమనవారిపేట, చిట్టినగర్‌కు చెందిన పీతల సందీప్, తిరుమలకొండ సంపత్ కుమార్‌లు నైజాం గేట్ వద్ద గంజాయి కలిగి అమ్ముతుండగా వారి వద్ద నుంచి నాలుగున్నర కేజీల గంజాయిని మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఇందులో మొత్తం ఐదుగురిని అరెస్టుచేసి కోర్టుకు తరలించినట్లు టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాపై స్పందించాలి

మాట్లాడుతున్న జ్యోత్స్న

**ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం :** గుంటుపల్లిలో అక్రమ ఇసుక రవాణా వెనుక టిడిపి నేతల సహకారం ఉందని ఇబ్రహీం పట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న దుర్గా ప్రసాద్ ఆరోపించారు. గుంటుపల్లిలో జరుగుతున్న ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని తెలుసుకున్న ఎమ్‌పిపి పాలడుగు జ్యోత్స్న ఇసుక తరలిస్తున్న వారిని పర్మిషన్లు అడగ్గా వారు ఎటువంటి ఆధారాలు చూపించలేదన్నారు. ఇసుక తెచ్చిన పడవ, రవాణా కోసం నిర్మించిన ర్యాంపు స్థలం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్య అనుచరుడిదని తెలిపారు. పేదలకు ఇసుక రవాణా చేస్తే నానా యాగీ చేసే మాజీ మంత్రి ఇప్పుడు ఏమి చెబుతారని ప్రశ్నించారు. అక్రమ రవాణా పై అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. మిషనరీ, లారీలు, జెసిబి సీజ్‌చేసి సహకరించిన స్థల యజమానిపై కేసు నమోదు చేయకపోతే నేషనల్ హైవేపై బైటాయిస్తాం అని హెచ్చరించారు.

## సీతారావమ్మకు సామినేని దంపతుల నివాళి

**ప్రజాశక్తి జగ్గయ్యపేట :** గోపాలకష్ణ సొసైటీ అధ్యక్షులు కోలపల్లి వెంకటేశ్వరరావు (బుల్లిబాబు) తల్లి, దివంగత సర్దార్ సామినేని విశ్వనాథం సోదరి, కోలపల్లి సీతారావమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మతి చెందారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఆయన సతీమణి సామినేని విమలభాను డాక్టర్స్ రోడ్‌లో గల వారి స్వగహానికి వెళ్లి సీతారావమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## దారిదోపిడీ కేసులో నిందితునికి జైలు

**ప్రజాశక్తి-విజయవాడ :** కష్ణ లంక పోలీస్ స్టేషన్ లో నమోదైన క్రైం.నెం. 317/2023 సెక్షన్ 394 ఐ.పి.సి కేసులో ముద్దాయి అయిన విజయవాడ కష్ణ లంక రాణిగారి తోటకు చెందిన లంకలపల్లి సాయి కిరణ్ ఏ దొంగ సాయి పై నేరం ఋజువైనందున మంగళవారం రెండవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఏ.బి.అప్పారావు నిందితునికి ఆరు నెలల జైలు శిక్ష , రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. దర్యాప్తులో భాగంగా ఈ ఏడాది మే 31న విజయవాడ కష్ణ లంక రాణిగారి తోటకు చెందిన లంకలపల్లి సాయి కిరణ్ ఏ దొంగ సాయిను అదుపులోనికి తీసుకుని విచారించి, అరెస్ట్ చేసి కోర్ట్ లో ప్రవేశపెట్టారు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో నేరంలో పాల్గొన్న జువైనల్‌ను అదుపులోనికి తీసుకుని జువైనల్ హోంకు తరలించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.గీతా సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్, అప్పటి కష్ణలంక ఎస్ఐ కృష్ణబాబు, సి.ఎం.ఎస్.సిబ్బంది పర్యవేక్షణలో ఆరుగురు సాక్షులను విచారించారు.

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం : జిల్లా టీడీపి సీనియర్ నాయకులు కెవివి సత్యనారాయణ (విజయ్ బాబు) అయ్యప్ప స్వామి ఇరుముళ్ల కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా), మల్లెల శ్రీనివాస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు**

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎంఎల్ఎ వసంత

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్

**ప్రజాశక్తి - మైలవరం :** మైలవరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రతిపక్ష పార్టీల ఎంపీల వద్దకు వెళ్లి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జి.కొండూరు మండలంలోని చెమటూరు గ్రామంలో రూ.42 లక్షలతో నూతనంగా నిర్మించిన చెవుటూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్ భవనాన్ని గోదామును కేడిసిసిబి చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, కేడీసీసీబీ డైరెక్టర్ గుమ్మడపు రవీంద్ర రాణాతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవినేని ఉమా తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని లేదా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేదంటే న్యాయస్థానంలో పరువు నష్టం దావా వేస్తానని అన్నారు. చెవుటూరు గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు రూ.30 లక్షలు కేటాయిస్తున్నానన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సొసైటీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించారు. పిఎసిఎస్ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 260 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 18 మందిని గుర్తించి వారికి ఉచితంగా ఏలూరు ఆశ్రమ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ దేవి శిరీష తెలిపారు. కంటి వైద్య పరీక్షలు చేయించుకున్న 218 మందికికి ఉచితంగా కళ్ళజోళ్లను ఇవ్వనున్నట్లు పిఏసిఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణురాలు దేవి శిరీష తన సిబ్బందితో కలిసి వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బలగాని తిరుపతిరావు, రెడ్డిగూడెం పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు రామినేని బుజ్జి, గోగులమూడి రవీంద్రారెడ్డి, వైస్ ఎంపిపి చాట్ల రాబర్ట్, రెడ్డిగూడెం 3 ఎంపీటీసీ సభ్యులకు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న వారికి ఎటువంటి సిబ్బంది ప్రత్యేక కషి చేశారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు విచ్చేసిన వారికి అవసరమైన వసతులను ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం

**ప్రజాశక్తి- నందిగామ :** నందిగామ పట్టణం అనాసాగరం 20వ వార్డులో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమం మంగళవారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్‌లను నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు చేసి, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల ముంగిట్లోనే ప్రజా రంజక పాలన అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల ఇళ్ల పట్టాలు మంజూరు చేసి దేశంలోనే చరిత్ర సష్టించిన సిఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పునఃనిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** పట్టణంలోని మఠం శివాలయానికి వెళ్ళ దారిలో ఉన్న బ్రిడ్జ్ వెడల్పు చాలా చిన్నదిగా ఉండుటం, శిథిలావస్థలో ఉండుట వల్ల పాదచారులు, వాహనదారులు చాలా భయభ్రాంతులతో తీవ్ర ఇబ్బంది పడుచున్న విషయం గమనించి అక్కడ వెడల్పు పెంచుతూ బ్రిడ్జ్ పునఃనిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లుగా మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈ బ్రిడ్జి వలన శివాలయానికి వెళ్ళు యాత్రికులకు, పాలేరులో చాకలి పనులకు, గొర్రెల కాపరి పనులకు వెళ్ళు వారికి, శ్మశాన వాటికలో దహనసంస్కార క్రియలు జరుపుకొనుకు వెళ్ళు వారికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్లు సాదుపాటి రాజు, గొట్టె నాగరాజు, వైసిపి నాయకులు దువ్వల రామకష్ణ, కావేటి కృష్ణ, మంగళగిరి ముత్యం బాబు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల జ్యోతిరావు పూలే వర్ధంతి

పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజేష్ తదితరులు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు విద్య ద్వారానే నెరవేరు తాయని బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు ఎన్.వి.రావు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమం స్థానిక కే.ఎల్.రావు నగర్‌లోని బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.రావు, ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలు విద్య ద్వారానే నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అవ్వరు బుల్లబ్బాయి, ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాయన శేఖర్ బాబు, కృష్ణాజిల్లా నగరాల సంఘం అధ్యక్షులు అడ్డూరి రాము , మల్లేశ్వరి, సురేఖ, ఉమా, పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్‌లోని కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ కార్యాలయంలో విఎంసి స్టాడింగ్ కమిటీ సభ్యులు మరుపిళ్ళ రాజేష్ జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళల సామాజిక సాధికారత కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ధర్మకర్త గురుమహంతు మహేష్, 51వ డివిజన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మైలవరం :** టిడిపి కార్యాలయంలోని కార్యక్రమంలో నాయకులు మల్లాల రాధాకష్ణ, లంక లితీష్, ఎండి జానీ, దూరు బాలకృష్ణ సహన బేగం పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల పంచాయతీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతీరావ్ పూలే చిత్ర పటానికి వైసిపి నాయకులు నివాళు లర్పించారు. **నందిగామ :** నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య లు వైసిపి, టిడిపి కార్యాలయాల్లో జ్యోతిరావు పూలే చిత్ర పఠాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో పూలే విగ్రహానికి యుట్యూబ్, సోషల్ మీడియా బందం పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తుంచారు. **గంపలగూడెం :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలే 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూర్వ విశ్రాంత ఎంఇఓ వి.శేషిరెడ్డి, హెచ్ఎం బి కిరణ్, వెల్ఫేర్ అసిస్టెంట్ యం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** చదువుతోనే సమన్యాయం, అభివద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు పూలే అట్టడుగు వర్గాల కోసం, మహిళా స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఎనలేని కృషి చేశారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు అన్నారు. **తిరువూరు :** జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

## ఇంటింటికీ జనసేన, టిడిపి కరపత్రాలు

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** తాడిగూడెంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి వారికి తెలుగుదేశం జనసేన ప్రభుత్వం వస్తే కలిగే లబ్ధిని వివరిస్తూ కరపత్రాలు పంచారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు.

## ఘనంగా దుబాయ్ కరీముల్లా జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి - నందిగామ :** ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా జన్మదిన వేడుకలు మంగళవారం నందిగామలో నిర్వహించారు. కరీముల్లా యూత్ ఆరో వార్డులో కేక్ కటింగ్ నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు.

సంక్షేమపథకాల బోర్డును ఆవిష్కరించిన దృశ్యం

## చింతలనర్వలో పల్లెకు పోదాం

**ప్రజాశక్తి - గంపలగూడెం :** మండలంలోని చింతలనర్వ గ్రామంలో బుధవారం రాత్రి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యురాలు జొన్నలగడ్డ మేరీ శాంతి, వివిధ గ్రామాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిన దృశ్యం

## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

**ప్రజాశక్తి - గంపలగూడెం :** కనుమూరులో బుధవారం సాయంత్రం ధాన్యం కొనుగోలు ప్రారంభమైంది. స్థానికంగా ఉన్న రైతు భరోసా కేంద్రం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు చెరుకు భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ అట్లూరి వెంకట కష్ణారెడ్డి, మండలవ్యవసాయ అధికారి బి.సాయి శ్రీ, సహకార సంఘ కార్యదర్శి ఎస్కె ఉస్మాన్, పంచాయతీ కార్యదర్శి జె అభిలాష్ రెడ్డి, గ్రామ సహాయకులు జి.శ్రీనివాసరావు, జె.కార్తిక్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అనుమతివ్వాలి : జనసేన

**ప్రజాశక్తి - భవానీపురం :** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, వాసవి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాలకు అనుమతి మంజూరు చేయాలని నగర పోలీస్ కమిషనర్‌ను జనసేన నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ విజ్ఞప్తి చేశారు. కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణస్వామి వ్రతాలు చేసుకునేందుకు అనుమతి కోరుతూ మంగళవారం విద్యాధరపురంలోని గుప్తా సెంటర్‌లో గల శ్రీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద 39వ డివిజన్ జనసేన అధ్యక్షులు ఏలూరు సాయి శరత్ ఆధ్వర్యంలో ఆయన నిరసన కార్యక్రమం నిర్వహించారు.

# ధాన్యం సేకరణలో అప్రమత్తత అవసరం : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

వ్యవసాయ క్షేత్రాల వద్ద సేకరించిన ధాన్యాన్ని నేరుగా రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు జిపిఎస్ ఉన్న వాహనాలను వినియోగించాలని ప్రభుత్వం నిర్దేశించిందని, ఏదైనా వాహనం ఆగిపోతే ధాన్యం సేకరణకు సంబంధించి మొత్తం రవాణా వ్యవస్థ నిలిచిపోతుందని ధాన్య సేకరణ విషయంలో ఎంతో అప్రమత్తత వహించాలని కష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని క్షేత్రస్థాయి అధికారులతో ధాన్యం సేకరణ పై ఆయన ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుతం ఉయ్యూరు డివిజన్లో ధాన్యం సేకరణ ప్రారంభమైందని, 45 వాహనాలు ఉయ్యూరు కంకిపాడు పామర్రు తదితర ప్రాంతాలకు పంపించే ప్రక్రియ మొదలైందని ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు కలెక్టర్ కు తెలిపారు. ధాన్యం సేకరణలో

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ జిల్లా యాప్ అందరూ తమ మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ పి.రాజబాబు సూచించారు. ఈ యాప్ ద్వారా పారదర్శకంగా దళారీల వ్యవస్థకు అవకాశం లేకుండా ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యం అమ్మకాలలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేలా రైతు సహకార సంఘాలు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇప్పటివరకు ఎంతమంది రైతులు ధాన్యం అందించారు, ఇంకా ఎంత మంది రైతులు సిద్ధంగా ఉన్నారు, ఎంత ధాన్యం లోడ్ ఐంది మొదలైన వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ధాన్యంలో తేమను కొలిచే తీరును పరిశీలించారు. జిల్లాలో ధాన్యం సేకరణకు అవసరమైన గొనె సంచులు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదన్నారు. ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా వారికి ధైర్యం కల్పించాలన్నారు. 3 వేల మెట్రిక్ టన్నులకు మించి ధాన్యం సేకరించే కేంద్రాల వద్ద ధాన్యం శాంపిల్ టెస్టింగ్ చేసే టెక్నికల్ అసిస్టెంట్‌కు అదనంగా మరో సహాయకులను వెంటనే నియమించాలని జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలను సరి చేయండి : కొనకళ్ల

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** గత నెల అక్టోబర్ నెలలో విడుదల చేసిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ రోల్ ఉన్న ఓట్ల అవకతవకలను సరిదిద్దాలని కోరుతూ టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు ఆధ్వర్యంలో మంగళవారం రోల్ అబ్జెర్వర్ బి.శ్రీధర్ ను కలక్టర్ సమావేశ హాలులో కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం నారాయణరావు పాత్రికేయులతో మాట్లాడుతూ మేము గమనించిన దాని ప్రకారం మచిలీపట్టణం పార్లమెంట్ పరిధిలో దాదాపు 45 వేలు ఓటర్లను ఇంకా సవరించాల్సి ఉందని ఇవన్నీ కూడా చనిపోయిన వారి ఓట్లు ,డబల్ ఎంట్రీ ఓట్లు ,వలస వెళ్లిన ఓట్లు ,ఒకే డోర్ నెంబర్ కలిగిన ఓట్లు ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రణాళిక బద్దంగా ,నిబద్ధతగా నిర్వహించడానికి కచ్చితమైన ఓటర్ల జాబితా చాల కీలక పాత్ర పోషిస్తుందన్నారు. చివరి ముసాయిదా ఓటర్ల జాబితా రూపకల్పనకు ఇంకా సమయం ఉన్నదున్న మేము లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకొని స్పష్టమైన,తప్పులులేని ఓటర్ల జాబితాను రూపొందిచాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పామర్రు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి వర్ల కుమార్ రాజా, పెడన నియోజవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్, తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, బత్తిన దాస్, పిప్పళ్ల కాంతారావు, అక్కుమాహంతి రాజా, దిలీప్ కుమార్, దేవరపల్లి అనిత, లంకిశెట్టి నీరజ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశకి-గుడివాడ రూరల్:** నందివాడ, గుడివాడ, పెదపారుపూడి మండలాల రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ రమాదేవి కోరారు. పంట కోసిన తరువాత కల్లాల్లో ధాన్యం అరబెట్టుకోవడం వలన ధాన్యం రంగుమార కుండా ఉంటుందన్నారు. గిట్టుబాటు ధర రావడానికి అవకాశం ఉందన్నారు. కోసిన వెంటనే పచ్చి ధాన్యాన్ని గోతాములలో వెయ్యడం వలన రంగు మారే పరిస్థితి ఉంటుందని, తేమ శాతం కూడా అధికమయ్యే పరిస్థితి ఉందన్నారు. రైతులు ధాన్యం కోనుగోలు కేంద్రాలలో కానీ రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి తమ పంటకు మంచి ధర పొందాలని సూచించారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 'మత్స్యకారుల సమస్యలు పట్టని ఎంఎల్ఏ'

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** నాగాయలంక మండలం ఎదురుమొండి దీవుల్లోని జింకపాలెం గ్రామం మత్స్యకారుల సమస్యను పరిష్కరించడం చేతకాకపోతే అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తన పదవికి రాజీనామా చేయాలని జనసేన అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద

విలేకరులతో మాట్లాడుతూ జింకపాలెం గ్రామ మత్స్యకారులు గత రెండేళ్లుగా జీవనాధారం కోల్పోయి వలసలు వెళ్లాల్సిన స్థితిలో ఐదు రోజులుగా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తూ ఉంటే ఇప్పటివరకు పాలకులు అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆ గ్రామస్తులు అంత కలసి ఎమ్మెల్యే వద్దకు వెళితే మీ ఊరి కంటే పక్కన ఉన్న నాచుకుంట గ్రామ ఓట్లు ఎక్కువ అని తక్కువ ఓట్లు ఉన్న వారి కోసం ఎక్కువ ఓట్లు ఉన్న ఊరిని వదులుకోవాలా అని ప్రశ్నించిన తీరు అత్యంత హేయంగా ఉందన్నారు. నిరుపేద మత్స్యకారులు సమస్య పరిష్కారం కోసం వస్తే ఎమ్మెల్యే ఓట్ల రాజకీయం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. జింకపాలెం మత్స్యకారులను మరింత ఇబ్బంది పెట్టేందుకు పోలీస్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మత్స్యశాఖ అధికారులు సమస్య పరిష్కరించకపోతే కోర్టుకు వెళ్లి సమస్యను పరిష్కరించుకుంటారని చెప్పారు.

## కరపత్రాలు పంపిణీ

**ప్రజాశక్తి-గుడివాడరూరల్**

మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎంపీపీ గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. మంగళవారం మల్లాయపాలెం పంచాయతీ వద్ద వై ఎపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు ఈ రోజు ప్రతి ఇంటి తలుపు తట్టాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జగన్ చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా పంచిపెట్టారు. చౌటపల్లి రోడ్డు నాలుగురోడ్ల కూడలిలో వైసిపి జెండా అవిష్కరించిన అనంతరం షేక్ తాజుద్దీన్ ఇంట్లో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, జడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, నాయకులు నగేష్, ఘంటా సురేష్, అబ్దుల్ అజుదిద్దీన్, కృష్ణ, నాగమణి పాల్గొన్నారు.

## దుప్పట్లు అందజేత

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ చదువులో రాణించాలని ఎంపీపీ ఎర్రగొల్ల నగేష్ విద్యార్థులకు సూచించారు. రేమల్లె బీసీ బాయ్స్ హాస్టల్ లో మంగళవారం జడ్పిటిసి గంగాభవానితో కలిసి ఆయన విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. హాస్టల్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు గవర్నమెంట్ స్కూల్‌లో చదువుకుని గవర్నమెంట్ జాబ్‌లు పొందే అవకాశం ఉందని అన్నారు. హాస్టల్‌లో ఉండడం వల్ల తోటి స్నేహితులతో డౌట్స్‌ను నివృత్తి చేసుకోవచ్చని ఇంకా సబ్జెక్టుల మీద జ్ఞానాన్ని పెంపొందిచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి పిఎసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరిసా, హాస్టల్ వార్డెన్ సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలపై ప్రచారానికే సంకల్ప యాత్ర : ఎంపిడిఒ

**ప్రజాశక్తి-ఘంటసాల:** కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల లబ్దిని వివరించేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివద్ధి అధికారిణి టి.అనూహ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిట్టూర్పు, పాపవినాశనం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలను నిర్వహించారు. చిట్టూర్పులో జరిగిన సభలో ఎంపిడివో మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను అందించాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ పరిపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన చేసి ప్రజలను ఆర్థికాభివద్ధి వైపుకు నడిపించేలా కషి చేస్తున్నట్లు వివరించారు. రైతుకు ఆర్థిక భరోసాగా పీఎం కిసాన్, మహిళలకు ఉజ్వల్ పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, ముద్ర లోన్లు, ఆయుష్మాన్ భారత్ వంటి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు గ్రామాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గహనిర్మాణాలు, సీసీ రహదారుల నిర్మాణం తదితర అభివద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రెండు గ్రామాల్లో డ్రోన్ల ద్వారా మందులు పిచికారి చేసే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

స్టాల్స్ ఏర్పాటు చేయగా, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రకతి వ్యవసాయంపై పలువురు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా పథకాలు పొందిన వారి అభిప్రాయాలు సేకరించటంతోపాటు అందని వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు గూడపాటి వెంకటేశ్వరరావు, కుంపటి అనిత, ఈవోపీఆర్డీ గుత్తికొండ కిషోర్, ఏవో మురళీకష్ణ, కెవికె శాస్త్రవేత్త వెంకట లక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బ్రహ్మయ్య, ఏపీఎం అమరేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 200 మందికి అన్నదానం

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 200 మందికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి ప్రత్యేక అలంకరణ చేశారు. మంగళవారం కావడంతో తెల్లవారుజాము నుండి యాత్రికులు అత్యధిక సంఖ్యలో స్వామివారిని

దర్శించుకున్నారు. దాత శ్రీగన్నెం సంజీవరావు, మంగామణి దంపతులు అన్నదాన సమారాధన వితరణకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ నెర్సు భూషణం, ఈవో కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయనిలబ్ధిదారులను స్వయంగా కలిసి ఇంటి నిర్మాణం పూర్తి అయ్యే విధంగా సహకరించాలని హౌసింగ్ ఏఈ ఎం సురేష్ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో శేషగిరిరావు అధ్యక్షత వహించగా సురేష్ మాట్లాడుతూ ఇసుక, ఇటుక, ఐరన్, సిమెంట్ కొరత లేకుండా లబ్ధిదారులకు అందించటం కోసం గృహ నిర్మాణ శాఖ కృషి చేస్తుందన్నారు. ఫిబ్రవరి నాటికి పూర్తిస్థాయి ఇంటి నిర్మాణాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి'

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** సచివాలయాల్లో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ల (జేఎల్‌ఎం) సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు జి గోపీచంద్ డిమాండ్ చేశారు. గోపీచంద్ ఆధ్వర్యంలో అవనిగడ్డలో ఎనర్జీ అసిస్టెంట్స్ జేఎల్‌ఎం గ్రేడ్ 2 సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా నియామకమైన ఎనర్జీ అసిస్టెంట్లు తమ విధి నిర్వహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా ప్రొబేషన్ డిక్లరేషన్ చేసి సర్వీస్ రిజిస్టర్లు ఓపెన్ చేయకపోవడం మిగతా సచివాలయ ఉద్యోగుల మాదిరిగానే 010 ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని తాము పనిచేసేది జిఎస్‌డబ్ల్యూఎస్ తరపున లేక ఎనర్జీ డిపార్ట్మెంట్ తరఫున అనేది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. మిగతా సచివాలయ ఉద్యోగుల వలె ఈఎల్, క్యాజువల్ సెలవులు మెడికల్ సెలవులు వంటి వాటిని మంజూరు చేయాలని, ఈ హెచ్ ఎస్ కార్డులు మంజూరు చేయాలని, డిఏ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలు అధికారులు ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేవరకు తమ సంఘం పోరాడుతుందని గోపీచంద్ తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబు, మోహనకృష్ణ నవీన్, హేమంత్, భాస్కర్ పాల్గొన్నారు.

# అదే ఊపు...అదే ఉత్సాహం...

- జింఖానా మైదానంలో ధూమ్...ధామ్
- మోడీని సాగనంపాలనే పిలుపుతో ముగిసిన మహాధర్నా
- ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతల సంఘీభావం

**ప్రజాశక్తి - విజయవాడ :** అదే ఊపు...అదే ఉత్సాహంతో మహాధర్నా రెండో రోజూ కొనసాగింది. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎపి కార్మిక సంఘాల ఐక్య వేదిక, ఎపి సంయుక్త కిసాన్‌మోర్చా సంయుక్త ఆధ్వర్యాన నగరంలోని జింఖానా గ్రౌండ్‌లో చేపట్టిన 48 గంటల మహాధర్నా మంగళవారం సాయంత్రం ముగిసింది. ప్రజా కంఠకపాలన సాగిస్తున్న మోడీని గద్దె దించడమే ధ్యేయంగా చేపట్టిన కార్మిక, కర్షక మహాధర్నా విజయవంతమైంది. నేతల ప్రసంగాలు, మధ్య మధ్యలో ఆట-పాట, సాంస్కృతిక కార్యక్రమాలతో సాయంత్రం వరకు సాగింది. భవిష్యత్తులోనూ ఇదే ఐక్యతను కొనసాగించాలని మహాధర్నా పిలుపునిచ్చింది. తొలిరోజున ధర్నా ముగిసిన అనంతరం రాత్రికి వందలాది మంది ధర్నా వేదిక వద్దనే నిద్రించారు. రెండో రోజున జనం తగ్గుతారేమోనని నిర్వాహకులు సందేహించినప్పటికీ వారి సందేహానికి తెరదించుతూ వేల సంఖ్యలో కార్మికులు, కర్షకులు హాజరయ్యారు. ఎంతో పోరాట స్ఫూర్తితో అత్యధిక సంఖ్యలో మహిళలు మొదటి నుంచి చివరి వరకు పాల్గొనడం విశేషమని అక్కడకొచ్చిన పలువురు పోలీసులు సైతం వ్యాఖ్యానించడం గమనార్హం. ఆయా ట్రేడ్ యూనియన్ల నేతలు, కార్యకర్తలు తమ తమ బ్యానర్లతో మహాధర్నా ప్రాంగణంలో నినాదాలు చేస్తూ ఫొటోలు దిగారు. మోడీని గద్దెదించాలని, కార్మిక, కర్షకుల ఐక్యత వర్ధిల్లాలంటూ నేతల ప్రసంగాలు సాగాయి. సుమారు 50 సంఘాల ఆధ్వర్యాన జరిగిన ఈ ధర్నా తమకు పెద్ద అనుభవమని, ఇటువంటి ఐక్యత రాష్ట్రానికి, దేశానికి ఎంతో అవసరమని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం గమనార్హం. ఒకే వేదికపై ఆయా సంఘాల నేతలు, విభిన్న కళాకారులు, కళారూపాలు శ్రమ జీవులకు అత్యంత ఉత్సాహాన్నిచ్చాయని పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సుదూరు ప్రాంతాల వెళ్లాల్సిన కార్మిక, కర్షకులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాకుండా భోజన ప్యాకెట్లు, మంచినీరు ఇచ్చి పంపారు. జింఖానా గ్రౌండ్‌లో రెండు రోజుల పాటు జరిగిన మహాధర్నా కార్మిక, కర్షక ఐక్యతను చాటింది. రాజకీయపక్షాలు, మేధావులు, వామపక్ష శ్రేణుల్లో దీనిపై పెద్దఎత్తున చర్చ సాగింది. మహాధర్నాకు మధ్యతరగతి ఉద్యోగ, కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు ధర్నాలో మాట్లాడి తమ సంఘీభావం వ్యక్తం చేశారు.

## ఉర్రూతలూగించిన కళారూపాలు

ప్రజాశక్తి - విజయవాడ : రెండో రోజున కూడా వివిధ కళారూపాలు ఉర్రూతలూగించాయి. కార్మికులు, కర్షకుల్లో జోష్ తీసుకొచ్చే రీతిలో వేదికపై ధూమ్ ధామ్ నిర్వహించారు. ఆయా సంఘాలకు చెందిన వందలాది మంది కళాకారులు పలు విప్లవగేయాలు ఆలపించారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు, ధరలు, కార్మిక, కర్షకుల కష్టాలు, వాటి పరిష్కారాలపై కళా ప్రదర్శనలు చేశారు. ఐద్వా, అంగన్‌వాడీ మహిళల కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రజానాట్యమండలి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రజాకళాకారుల సమాఖ్య తదితర అనేక సంఘాల కళాకారులు ప్రదర్శించిన కళారూపాలతో విశేషంగా అలరించాయి. "ఏంటన్నా రైతన్నా చూస్తావు ప్రశ్నించక తప్పదు" అంటూ ఆంధ్రప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాట కార్మిక, కర్షకులను ఆలోచింప చేసింది. "ఓ అరుణపతాకమా...చేగొనుమా రెడ్ సెల్యూట్" అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు, "దేశం నాశనమవుతుందో...నరేంద్ర మోడీ చేతిలో పడి" అంటూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు, "భూమికోసం...భుక్తికోసం" అంటూ అమరవీరులను స్మరించుకుంటూ పాడిన పాటలు ఆలోచింపజేశాయి. విజయవాడ ఐద్వా కళాకారులు, విశాఖకు చెందిన ఆశ వర్కర్లు సిఐటియు సమరభేరిపై కోలాటం ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఉచిత పథకాలు...ధరలపై వ్యంగ రూపకం ఎపిఎన్ఎం కళాకారులు ప్రదర్శించారు.

## కుటుంబ వాతావరణం

### పిల్లలతో సహా తరలివచ్చిన కార్మికులు, కర్షకులు

**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

ఏపి కార్మిక సంఘాల ఐక్య వేదిక, ఏపి రైతు సంఘాల సమన్వయ సమితి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో చేపట్టిన 48 గంటల మహాధర్నాకు రెండో రోజు మంగళవారం కూడా పెద్దసంఖ్యలో కార్మికులు, కర్షకులు తరలి వచ్చారు. మహాధర్నాలో కార్మికుల మధ్య కుటుంబ వాతావరణం నెలకొంది. సుదూరం నుంచి కొంత మంది కార్మికులు తమ కుటుంబాలతో సహా హాజరు కావడం గమనార్హం. చిన్న పిల్లలను సైతం భుజాన వేసుకొని వందల కిలోమీట్లు ప్రయాణించి కటుంబమంతా మహాధర్నాలో పాల్గొనడం వారి స్ఫూర్తికి నిదర్శనం. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన కార్మికులు, కర్షకులు ఒకరికొకరు పలకరించుకుంటూ తమ మధ్య ఉన్న ఆత్మీయతను తెలుపుకుంటూ మహాధర్నాకు గుర్తుగా సెల్ఫీలు, ఫొటోలు దిగారు. విద్యుత్, విద్య, వ్యవసాయం తదితర రంగాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఏఐఇసిఎ, ఏఐడిఎస్ఓ వంటి కొన్ని ప్రజా సంఘాలు కరపత్రాలను పంపిణీ చేశాయి. పాలస్తీనా, ఇజ్రాయేల్ దేశాల యుద్ధం నేపథ్యంలో పాలస్తీనాకు మద్దతు తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. మహాధర్నాకు ప్రత్యేకంగా తయారు చేసిన బ్యాడ్జీలు ఆకర్షించాయి. ధర్నాకు వాహనాల్లో వచ్చిన వారికి జిఎస్ రాజు స్ట్రీట్, బిఆర్‌టిఎస్ రోడ్డులో పార్కింగ్‌కి అవకాశం కల్పించారు. మహాధర్నాను ప్రపంచ వ్యాప్తంగా వీక్షించేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా లైవ్ టెలికాస్ట్ చేపట్టారు. ఆన్‌లైన్‌లో దీనిని వీక్షించేందుకు, లైవ్ అప్‌డేట్స్ కోసం అవసరమైన స్కానింగ్ క్యూఆర్ కోడ్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. హాజరైన కార్మికులు, కర్షకులకు భోజన వసతి కల్పించారు. ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం, మధ్యలో టీ స్నాక్స్ అందించారు.

ధర్నాకు ఆటంకాలు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. మైదానం ముందున్న రహదారులను బ్యారికేడ్లు పెట్టి ట్రాఫిక్‌ను మళ్లించారు. మహాధర్నాకు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మద్దతు తెలిపారు. ఐఎన్‌టియుసి నేతలు 20 మంది ప్లకార్డులతో ప్రదర్శనగా వచ్చి ధర్నాలో పాలొన్నారు. అలాగే ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, టిడిపి నేత గద్దె దఅనురాధ మహాధర్నాకు మద్ధతు ప్రకటించారు. కార్మికుల హక్కులను కాపాడుకోవాలన్నారు. అమరాతి రాజధానిపై వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. రాజధాని రైతులను కాపాడుకోవాలన్నారు.

### ఫస్ట్ ఎయిడ్ సెంటర్

మహాధర్నాలో పాల్గొన్న కార్మికులు, కర్షకులకు అత్యవసర వైద్య సదుపాయం అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రముఖ వైద్యులు, ప్రొఫెసర్లు డాక్టర్ కొడాలి రామకృష్ణ, డాక్టర్ జయకర్ బాబు తమ బృందంతో కలిసి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సుమారు వంద మందికిపైగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

### సిఐటియు టీ షర్టులు

కొంత మంది కార్మికులు, నేతలు సిఐటియు పేరుతో ముద్రించి ధరించిన టీషర్టులు మహాధర్నాలో ప్రత్యేక ఆకర్షణగా నిలచాయి. ఎరుపు రంగు టీషర్టుకు తెల్లటి రంగు అక్షరాలతో ఇతర కార్మికులకు స్ఫూర్తిని కలిగించేవిగా నిలిచాయి.

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

ఎ.వి.నాగేశ్వరరావు

ఈశ్వరరావు

గద్దె అనురాధ

ఐ.వెంకటేశ్వర్లు

కిషోర్ కుమార్

ఎన్.వెంకటేశ్వర్లు

పి.అజయ్‌కుమార్

వై.కేశవరావు

వి.వెంకటేశ్వర్లు


ఎస్.రాజేంద్రప్రసాద్

వి.ఉమామహేశ్వరరావు

విద్యాసాగర్

మహాధర్నాలో కళారూపాల ప్రదర్శనలు, కార్మిక, కర్షక ఉద్యమాలపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్, బ్యానర్లతో వచ్చిన కార్మికులు, కర్షకులు

# ఓటర్ల జాబితాలో తప్పులకు తావివ్వొద్దు : శ్రీధర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** ఎన్నికల సంవత్సరం కాబట్టి ఫోటో ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిజమైన ఓటర్లను నమోదు చేయాలని రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్ అన్నారు.ఫోటో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 కార్యక్రమానికి సంబంధించి కృష్ణాజిల్లా రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్ మంగళవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు, ఎ ఈ ఆర్ ఓ లు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, కృష్ణాజిల్లాలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పై సమీక్షించారు.వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఫోటో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్ అన్నారు. తొలుత కృష్ణాజిల్లాలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు, 25 మండలాలు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటరీ నియోజకవర్గం ఉన్నాయన్నారు. జిల్లా

మాట్లాడుతున్న రోల్ అబ్జర్వర్ శ్రీధర్

జనాభా 20,39,773 కాగా ఓటర్ల జాబితాల సవరణ షెడ్యూల్ ప్రకారం గత నెల 27 నాటికి ముసాయిదా జాబితాలు ప్రకటించడం జరిగిందన్నారు, దీని ప్రకారం జిల్లాలో పురుష ఓటర్లు 7,12,199, మహిళా ఓటర్లు 7,61,513, థర్డ్ జెండర్ ఓటర్లు 90 కాగా మొత్తం 14, 82,803 ఓటర్లు ఉన్నారని తెలిపారు. రోల్ అబ్జర్వర్ ఫోటో ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిజమైన ఓటర్లను నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలు స్వచ్ఛీకరణ చేయడం, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం ఎంతో ముఖ్యమన్నారు. వివిధ రాజకీయ పక్షాల నుంచి వచ్చిన ఫిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఈసీ నిబంధనలు పాటించి పరిష్కరించాలన్నారు. ఎక్కువగా ఫిర్యాదులు వచ్చిన నియోజకవర్గాలలో వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓటర్ల జాబితాలపై క్లెయిమ్లు అభ్యంతరాల స్వీకరణకు డిసెంబర్ 9 వరకు గడువు ఉందని, డిసెంబర్ 26 లోగా వాటిని పరిష్కరించాలని, 2024 జనవరి 5 నాటికి తుది జాబితాలు ప్రకటించాలన్నారు. డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించి క్లైములు అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మరణించిన వారి ఓట్లు, వలస వెళ్లినవారి ఓట్లు, డబ్లింగ్ ఓట్లు తొలగించాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా మాట్లాడుతూ ఓటర్ల జాబితాలలో ఒకే డోర్ నెంబర్తో చాలా ఓట్లు ఉండడం, జీరో డోర్ నెంబర్ తో ఉన్న ఓట్లు సరి చేయించాలన్నారు. సిపిఎం నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీవోలు- ఈఆర్వోలు ఎం వాణి (బందరు), పద్మావతి (గుడివాడ), రాజు (ఉయ్యూరు), ఈఆర్వోలు చంద్ర లీల, పార్వతి, షాహిద్ బాబు, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు హత్య

**ప్రజాశక్తి-గుడివాడ:** ఇద్దరు మిత్రుల మధ్య సెల్ ఫోన్ విషయమై జరిగిన స్వల్ప వివాదంలో యువకుడు హత్యకు గురైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ధనియాల పేటకు చెందిన రెడ్డి శ్రీను తన మిత్రుడైన తలగడదీవి సతీష్కు సెల్ఫోన్ తాకట్టు పెట్టాడు. డబ్బు చెల్లిస్తా తన సెల్ ఫోన్ తిరిగి ఇవ్వాల్సిందిగా మిత్రుడు సతీష్ ని రెడ్డి శ్రీను అనేకసార్లు అడిగినా స్పందించకపోవడంతో ఇద్దరి మధ్య వివాదం నెలకొంది. ధనియాల పేట కాలనీలో రెడ్డి శ్రీను రోడ్డుపై ఎదురుపడ్డ సతీష్ ను తన ఫోను ఇస్తావా లేదా అని నిలదీశాడు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో రెడ్డి శ్రీను ఆగ్రహంతో సతీష్ పై చెయ్యి చేసుకోవడంతో కుప్పకూలిపోయాడు. ఘటనా స్థలంలో ఉన్న కొందరు యువకులు హుటాహుటిన సతీష్ ను గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్య పరీక్షలు చేసిన వైద్యులు అతను మరణించినట్లు ధ్రువీకరించారు. ఫోన్ ఇవ్వలేదనే కోపంతోనే సతీష్ను కొట్టానని శ్రీను ఒప్పుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు ఉచితంగా సినిమా ప్రదర్శన

**ప్రజాశక్తి-కోడూరు:** గత 20 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలందరి ఆదరాభిమానాలు పొందుతున్న స్వచ్ఛంద సేవా సంస్థ లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలోని ఐదు వేల మంది విద్యార్థులకు ఈ నెల 24 నుంచి 27 వరకు కోడూరులోని శ్రీలక్ష్మి థియేటర్లో భగవంత కేసరి మూవీ ఉచితంగా ప్రదర్శించారు. ఆడపిల్లలకు ధైర్యం కల్పించి తమ కాళ్ల మీద తామే నిలబడే స్థాయిలో పెంచాలని సందేశం ఇచ్చి గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి ఆడపిల్లలకు అర్థమయ్యేటట్లుగా వివరించి సినిమాలో చక్కగా చూపించారని లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధినేత పూతబోయిన అయ్యప్ప స్వామి తెలిపారు. గత 20 సంవత్సరాలుగా తాము చేసే ప్రతి కార్యక్రమంలో తోడ్పాటునందిస్తున్న అవనిగడ్డ నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## వాటర్ప్లాంట్ ప్రారంభం

**ప్రజాశక్తి-గన్నవరం:** ఎన్నో ఏళ్లుగా మంచినీరు కావాలనే కొత్తగూడెం ప్రజల చిరకాల కోరికను తీర్చాలని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తెలిపారు. మంగళవారం గన్నవరం మండలం కొత్తగూడెం గ్రామములో సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ చాలాకాలంగా ఈ గ్రామంలో ఆర్ వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని, దీనికి స్పందించి సొంత నిధులు వ్యయం చేసి ప్లాంట్ ఏర్పాటు చేశానని చెప్పారు. అనంతరం గ్రామములో కొలుసు శివయ్య ఇంటి నుండి అంగనవాడి బి.సి కాలనీ వరకు, మెయిన్ రోడ్ నుండి కొలుసు హనుమంతరావు ఇంటి వరకు మరియు మెయిన్ రోడ్ నుండి చేకూరి శ్రీనివాసరావు ఇంటి వరకు 13 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్ ప్రారంభోత్సవం కార్యక్రమం

చేశారు. గన్నవరం మండలం కొత్తగూడెం గ్రామములో అంగడాల సాంబశివరావు ఇంటి నుండి చింతల వెంకటేశ్వరరావు ఇంటి వరకు సి.సి రోడ్ మరియు డ్రైనేజీ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఇందుకోసం 48 లక్షల రూపాయలు గ్రాంటు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జడ్పీటీసీ ఎలిజిబెత్ రాణి, గ్రామ సర్పంచి రాంబాబు పాల్గొన్నారు.

## కంకిపాడులో టిడిపి ప్రచారం

**ప్రజాశక్తి-కంకిపాడు:** కంకిపాడు మండలంలో తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం 173వ బూత్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కొండా నాగేశ్వరరావు, పత్తి తిరుపతిరావు, గోగినేని వెంకటరమణ, పోలవరపు రాజారావు, గొడ్డళ్ల కృపారావు పాల్గొన్నారు. **చల్లపల్లి:** టిడిపి ఆధ్వర్యంలో 'బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం స్థానిక ఎస్టీ కాలనీ (65వ బూత్) పరిధిలో మంగళవారం జరిగినది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, బూత్ ఇంచార్జ్ కుంభ శ్రీకృష్ణ, గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, మోర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## రేపు వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

**ప్రజాశక్తి-గన్నవరం:** గన్నవరం నియోజక వర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో అన్ని యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఈ నెల 30వ తేదీ ఉదయం బాపులపాడు ఉన్నత పాఠశాలలో జరిగే స్కూల్ కాంప్లెక్స్ జరుగుతుందని ధనియాల నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ప్రతి ఒక్కరు తప్పని సరిగా హాజరుకావాలని తెలిపారు . జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం 'ఆడుదాం ఆంధ్ర'కు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఏకమవుదాం

**ప్రజాశక్తి-చల్లపల్లి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు ప్రజలంతా ఏకం కావాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏపీ, తెలంగాణ ఉమ్మడి రాష్ట్ర చైర్మన్ విమలక్క పిలుపునిచ్చారు. మంగళవారం చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో చండ్ర పుల్లారెడ్డి 39వ వర్ధంతి, అమరవీరుల సభ, అమరుల స్మారక ర్యాలీ నిర్వహించారు. విమలక్క మాట్లాడుతూ దేశంలో మనువాద శక్తులు, మతోన్మాద శక్తులు ఏకమై ప్రజల పైన దాడి చేస్తున్న నేపథ్యంలో విప్లవకారులంతా ఏకమై ప్రజలను గెలిపించాలన్నారు. ఉన్న వాళ్లు లేని వాళ్లు అని ప్రజలను వేరు చేస్తూ, ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజలను చీల్చుతున్న పార్టీలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. భారత విప్లవ ఉద్యమంలో అసువులు బాసి అమరులైన వారందరినీ స్మరించుకునేందుకు నవంబర్ నెలను అమరుల మాసంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. 39 ఏళ్ల క్రితం చండ్ర పుల్లారెడ్డి స్థాపించిన ప్రతిఘటన పోరాటంలో అమరులైన వారి ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్లాల్సిన ఆవశ్యకత

మాట్లాడుతున్న విమలక్క

నెలకొందన్నారు. ముందుగా చల్లపల్లిలో అమరుల స్మారక ర్యాలీ నిర్వహించారు. స్మారక స్థూపం వద్ద విప్లవ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏ.పి.ఆర్.సి.ఎస్ రాష్ట్ర నాయకులు కొండా దుర్గారావు, ఏపీ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు సింగోతు నాగేంద్రం, కొల్లేరు పోరాట నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు కార్మికుల బకాయిలు చెల్లించాలి

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** సమగ్ర శిక్ష పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పార్ట్ టైం ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర పి టి ఎ అధ్యక్షులు సిహెచ్ఎన్ దేవేందర్ రావు , అంకాని శేషుబాబు , గడిదేశి వనజ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ద్వారా రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పార్ట్ టైం కేజీబీవీ లలో సుమారు 25 వేల మంది అనేక సంవత్సరాలు నుండి పనిచేస్తున్నామని మేమందరము జీతం మీద ఆధారపడి బ్రతికే చిరుద్యోగులమని జీతం మీద ఆధారపడి జీవిస్తున్న తమకు గత మూడు నెలల నుండి అనగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ వేతనాలు అందక కుటుంబాలు పస్తులతో కాలం గడుపుతున్నమన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని బకాయి వేతనాలు ఒకేసారి చెల్లించేలాగా చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.గత కొంతకాలం నుండి మూడు నెలలకు ఒక నెల వేతనం చెల్లిస్తున్నారని దీనివలన చిన్నచిన్న జీతాలతో చాలీచాలక అప్పుల ఊబిలో కూరుకుపోవుచున్నాము కావున మా యందు దయవుంచి బకాయి వేతనాలు వెంటనే చెల్లించేలాగా చర్యలు తీసుకోవలన్నారు.అలాగే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని అప్పటిలోగా ఎంటిఎస్ అమలు చేసి డిఏ హెచ్ఆర్ఏ ఇవ్వాలని, కారుణ్య నియామకాలు వేతనంతో కూడిన మెడికల్ లీవులు, ఈఎస్ఐ, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**ప్రజాశక్తి-గూడూరు:** రైతు సంక్షేమానికి భరోసా కల్పిస్తూ పిఎం కిసాన్ పథకం తో ప్రధానమంత్రి రైతులకు సాయం చేస్తున్నారని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు మండలం ఆకుల మన్నాడు లో ఏర్పాటు చేసిన వికాస్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 2019 లో ప్రారంభించిన పీ ఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు మూడు సమాన వాయిదాల్లో ఏడాదికి ఆరు వేల రూపాయల సహాయం అందచేయటం వలన రైతులకు సాగు లో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వ్యవసాయాధికారి జివి శివప్రసాద్, ఎంపిడిఓ సుబ్బారావు పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారథి జగన్ : సర్పంచ్

**ప్రజాశక్తి-మోపిదేవి:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ రథసారథి అని సర్పంచ్ తుమ్మా సోమలమ్మ అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం పల్లెకి పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు.

తొలుత సంక్షేమ, అభివృద్ధి పథకాలతో కూడిన బోర్డులను సర్పంచ్ సోమలమ్మ ఆవిష్కరించారు. ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రూ. 17 కోట్ల రూపాయలు పైగా వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల కోసం గ్రామ సచివాలయ పరిధిలో మంజూరైనట్లు పంచాయితీ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి దుర్గా సాగర్, ఉప సర్పంచ్ కొక్కిలిగడ్డ వరుణ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు, ఇలియాస్ బుల్లి గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగ మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ అబ్బూరి నాంచారయ్య, గ్రామ ప్రముఖులు తుమ్మా రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీలు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** యువతరం ఓటు ప్రగతికి మెట్లని గుడివాడ ఆర్డీఓ పద్మావతి అన్నారు. మండలంలోని అంగలూరు బాలికల పాఠశాలలో ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు చాలా విలువైనది ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం బైక్ ర్యాలీని ఆర్డీఓ పద్మావతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ గుడ్లవల్లేరు సచివాలయం నుండి ప్రధాన రహదారిపై వైయస్సార్ బ్రిడ్జి వరకు నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ వస్తాను, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ, ఎంఈఓ గోపాలరావు పాల్గొన్నారు.

# మహనీయుడు పూలే

## వర్ధంతిలో కలెక్టర్ ఢిల్లీరావు

**ప్రజాశక్తి - విజయవాడ :** బడుగు బలహీన వర్గాలు, అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం పూలే చేసిన త్యాగాలను మననం చేసుకుంటూ వారి బాటలో నడవాలన్నారు. అస్పృశ్యతా నిర్మూలనకు నిరంతరం శ్రమించిన మహా నేత అన్నారు. సామాజిక అసమానతలు లేని నూతన సమాజాన్ని స్థాపించేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. నిరుపేద విద్యార్థులు ముఖ్యంగా బాలికా విద్యకోసం జ్యోతిరావు పూలే, ఆయన సతీమణి సావిత్రిబాయి ఎంతో కృషి చేశారన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే జీవితాంతం పోరాడారని అన్నారు. సామాజిక తత్వవేత్త, సంఘ సేవకుడిగా పూలే చేసిన సేవలను కలెక్టర్ గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి యం.రుక్మాంగదయ్య పాల్గొన్నారు.

## ఏలూరు లాకులు, రైల్వేస్టేషన్ జంక్షన్ల పరిశీలన

**ప్రజాశక్తి - విజయవాడ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఉదయం 36వ డివిజన్ ఏలూరు లాకులు జంక్షన్, 35వ డివిజన్ గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ వద్ద రైల్వే స్టేషన్ జంక్షన్‌ను పరిశీలించారు. ఏలూరులో లాకులు కెనాల్ బండ్ దగ్గర పేరుకుపోయిన చెత్తను వర్కర్లు క్లీన్ చేయడాన్ని పరిశీలించారు. ఏలూరు లాకులు జంక్షన్లో ఫుట్ పాత్లు, రోడ్లు పాడైపోవడం గమనించి అధికారులకు వెంటనే ఫుట్పాత్లు, రోడ్లు రిపేర్లు చేయించి త్వరితి గతిన పనులు పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. రైల్వేస్టేషన్ జంక్షన్ లో పాడైపోయిన ఫుట్పాత్ ట్రైల్స్‌ని గమనించి ఫుట్పాత్ ట్రైల్స్‌ని మార్చాలని, జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం హనుమాన్ పేటలోని వెహికల్ డిపోను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## విఎంసి మొబైల్ కోర్టులో పలువురికి జరిమానా

**ప్రజాశక్తి - విజయవాడ :** మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి బి.విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం పలువురికి జరిమానా విధించారు. రోడ్డుపై చెత్త వేసినందుకు, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినందుకు సర్కిల్-2 పరిధిలో శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 18 కేసులపై విచారణ జరిపారు. సంబంధిత వ్యక్తులకు రూ.3780 జరిమానా విధించారు. ఒకసారి జరిమానా విధించాక రెండోసారి కూడా ఆ తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకొని లైసెన్స్ కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-2 డాక్టర్ వి రామకోటేశ్వరరావు, సానిటరీ సూపర్వైజర్-4 యం.మహేష్ బాబు పాల్గొన్నారు.

## వైసిపి ఆఫీసులో పూలే వర్ధంతి

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి జరిగింది. కొండపల్లి సచివాలయ కన్వీనర్ల కో-ఆర్డినేటర్ లంకె అంక మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మనుషులంతా సమానత్వంతో జీవించాలని, జీవితాన్ని ధారపోసిన సామాజిక తత్వవేత్త, మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. పూలే ఆశయాలు, కార్యాచరణ అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శివారెడ్డి, నల్లమోతు దయాకర్, ప్రకాశ్, కౌన్సిలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో జైకా, యునిడో బృందం పర్యటన

**ప్రజాశక్తి - విజయవాడ :** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జైకా, యునిడో ప్రతినిధులతో సమీక్ష సమావేశం విఎంసిలోని ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగింది. గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ ఫెసిలిటీ నిధులతో యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు రూ.12 కోట్లతో నగర పరిధిలో ఉన్న ఎస్టీపీలు మరియు డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్లను అభివృద్ధి పరిచి, పర్యావరణ హితమైన బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాట్లు చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు అనుగుణంగా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో, బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ స్థాయిలను తగ్గించడంలో ఈ ప్రాజెక్ట్ ప్రభావాన్ని విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జైకా బందానికి వివరించారు. ఈ సమావేశంలో నీరజ్ కుమార్ నెగి, సీనియర్ ఇవాల్యుయేటర్ ఆఫీసర్ గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ వాషింగ్టన్ డిసి యూఎస్ఏ, అలెగ్జాండర్ ఫ్రాన్సిస్ బర్గర్, ఇంటర్నేషనల్ ఎక్స్పర్ట్ ఆఫ్ పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ ఎట్ ఇండిపెండెంట్ ఇవాల్యుయేషన్ ఆఫీస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ వాషింగ్టన్ డిసి యుఎస్ఏ, నందపాల్ సింగ్ సీనియర్ టెక్నికల్ అడ్వైజర్, ఎస్‌సిఐఎపి ఇండియా, యూనిడో, న్యూఢిల్లీ, వెంకట రమణారావు పెర్మారి, అర్బన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్మెంట్ స్పెషలిస్ట్, (విజయవాడ, గుంటూరు)సిటీ కోఆర్డినేటర్, ఇండియా, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కే.వీ సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం, ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## నున్నలో రూ.100 కోట్లతో విద్యుత్ వాహనాల పరిశ్రమ

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ తయారు చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో నెడ్‌క్యాప్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.బుచ్చిరాజు, విజయవాడ రూరల్ మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వై.నాగిరెడ్డి, అవేరా సంస్థ ప్రతినిధులు ఎ.సత్య, ఎ.కృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P.No.140/22 in O.S.No.576/19**

Between:
పుప్పాల విఘ్నేశ్వరరావు ...వాది/డి.హెచ్.ఆర్
మరియు
అల్లూరి లక్ష్మణరావు, S/o. నాగేశ్వరరావు, పెసరమిల్లి, గుడ్లవల్లేరు మండలం, కృష్ణాజిల్లా.
...ప్రతివాది/జె.డి.ఆర్

పై నెంబరు E.P 140/22 in O.S. 576/19 లో ప్రతివాది/జెడిఆర్ అయిన మీ హాజరు నిమిత్తం ది.18-12-2023నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:18-12-2023
మచిలీపట్నం,
ది.28-11-2023
సోడిశెట్టి బాలాజీరావు
న్యాయవాది
మచిలీపట్నం

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P.No.138/22 in O.S.No.578/19**

Between:
పుప్పాల శ్రీనివాసరావు ...వాది/డి.హెచ్.ఆర్
మరియు
అల్లూరి లక్ష్మణరావు, S/o. నాగేశ్వరరావు, పెసరమిల్లి, గుడ్లవల్లేరు మండలం, కృష్ణాజిల్లా.
...ప్రతివాది/జె.డి.ఆర్

పై నెంబరు E.P 138/22 in O.S. 578/19 లో ప్రతివాది/జెడిఆర్ అయిన మీ హాజరు నిమిత్తం ది.18-12-2023నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:18-12-2023
మచిలీపట్నం,
ది.28-11-2023
సోడిశెట్టి బాలాజీరావు
న్యాయవాది
మచిలీపట్నం

**IN THE COURT OF THE MVACT CUM XXVI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD**
**O.P.No. : 1653 of 2019**

Between:
P.Sivaram and others ...Petitioners
AND
G.Seethaiah, and others ...Respondents

To
1. G.Seethaiah S/o. Venkayya R/o. H.No.1-189, Ambapurarn, Vijayawada, Krishna District.

Please take notice that the above petitioners have filed the case for grant of compensation for the death of P.Sowjanya, in a motor vehicle accident with lorry bearing No.AP-16-TH-5154, which occurred on 04-07-2019, under the limits of P.S. Vijayawada city -II.

The above case is posted to 14-12-2023, at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

**K.ANAND REDDY**
**D.VENKAT RAMANA**
Counsels for the Petitioner
F.No. 212, Jamuna Towers, Malakpet, Hyderabad-36.

**CHANGE OF NAME**

I, **MARAGADA SIVA BHASKARA REDDI (Old Name)**, Resident of D.No. 7-5-49, Jada Papaiah Street, Mahanthipuram, One Town, Viiayawada, NTR, Andhra Pradesh - 520001. My Name has been changed to **MARAGADA SIVA BHASKARA REDDY (New Name)**. Here after my name is known as **MARAGADA SIVA BHASKARA REDDY.**

**CHANGE OF NAME**

I, **SAPPA SUNITHA** (Old Name), W/o. **SAPPA RAVI KUMAR**, resident of D.No 8-54 PEDAAVUTAPALLI, KRISHNA- 521286, A.P.

I have changed my name as **SAPPA SUNEETHA** (New Name). W/o. **SAPPA RAVI KUMAR**, Hereafter my name is known as **SAPPA SUNEETHA** (New Name), W/o. **SAPPA RAVI KUMAR.**

**IN THE COURT OF THE 16th ADDL. DISTRICT JUDGE::NANDIGAMA**
O.S.No.41/2017.
***
BETWEEN:
Chittiprolu Usha Plaintiff
And
Karnati Punnamma & 13 others. Defendants.
* * * *
To
11.Panchumarthi Niharika (Mob. No. 9756798501 & 9756798502), W/o.Nagaraju, Hindu, resident at Denso India Pvt., Limited, Plot No.16, Industrial Park-II, Salempur Mendood, Haridwar District, Uttarakhand State

పై నంబరు దావాలో వాది మీ విక్రయ అగ్రిమెంటు అమలు నిమిత్తం దావాదాఖలు చేసినందున స్వతహాగా గానీ, ప్లీడరు ద్వారా గానీ, అట్లే అన్ని ప్రశ్నలకు ఉత్తరము చెప్పగూడిన కూడా వచ్చే ఏదో మనిషి ద్వారా గాని సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పగలందులకు 2023 సం॥ డిసెంబరు నెల 8వ తేదీన 10.30 గంటలకు యీ కోర్టులో హాజరగుటకు వాయిదా యిచ్చియున్నారు. ఆరోజున మీరు ఈ దావాలో సంజాయిషీ చెప్పు కొనుటకున్నూ శ్రీ కోర్టువారు వాయిదా యివ్వడమైనది. పై చెప్పబడ్డ దినమందు మీరు హాజరుకాకుండా తప్పిపోయే యెడల మీ పరోక్షమందు ఆ వాజ్యమును విమర్శచేసి తీర్మానించబడునని మీరు తెలుసుకోవలసినది.

**T.V.MARKANDESWARA RAO**
**T.V.V.S.SARMA**, Advocates
Nandigama
వాయిదా 8.12.2023 ది.29.11.2023

**నోటీసు**
**మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా**
**M.V.O.P. No. 126/2019**

*Between:*
1. యం.టి.హరీష్ -పిటీషనరు
మరియు
1. మీసాల గౌరీసు మరియు ఇరువురు -రెస్పాండెంట్లు

టు:
**2వ రెస్పాండెంటు:**
కోతి సంపతరెడ్డి, తండ్రి: లింగారెడ్డి, డోర్ నెం. 27-12-38, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీరు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలుపరచుటకుగాను పై కోర్టు వారు ఉత్తర్వులు యిచ్చినందున యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

***వాయిదా తేది: 01-12-2023***
**పుత్సా వెంకట రవి**
స్థలం: కొవ్వూరు అడ్వకేట్
తేది: 25-11-2023 కొవ్వూరు

**మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
BETWEEN:
**మహంకాళి నాగేశ్వరరావు** DHR
And
**బచ్చు గురవయ్య వగైరాలు** JDR

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పైన తెలిపిన జె.డి.ఆర్‌కు సర్వ హక్కుభుక్తములు కలిగియున్న ఈ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట ది.15.12.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొన దలచినవారు స్వయముగా పై కోర్టువారి ఎదుట ది. 15.12.2023వ తేదీన ఉదయం 10:30 గం॥లకు పాల్గొని వేలం పాడు కొనవలెను.

**షెడ్యూలు**
NTR జిల్లా, కంచికచర్ల సబ్ రిజిష్ట్రీ యిలాకా, కంచికచర్ల మండలం, కంచికచర్ల తాలుకు, కంచికచర్ల గ్రామ పంచాయితీ పరిధిలోని 7వ వార్డు లోని ఇంటి నం.7-15 లో గల యిల్లు మరియు స్థలం య.0.09 సెంట్లలో 106 1/2 చ॥గ॥లకు హద్దులు : తూర్పు : బి.వెంకటేశ్వరరావు గారి ఆస్తి, దక్షిణం : పంచాయితీ బజారు, పడమర : బజారు, ఉత్తరం : దాసరి కోటేశ్వరరావు గారి ఆస్తి డి.హెచ్.ఆర్. కిమ్మత్తు -రూ.30,00,000/-
నందిగామ, **CH. SRINIVAS**, Advocate
ది.29.11.2023 Nandigama

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
బుధవారం 29 నవంబర్ 2023



# సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

## వర్ధంతి కార్యక్రమాల్లో వక్తలు

**మానవతా వాది, గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాలను కృష్ణాజిల్లాలో పలు మండలాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులర్పించి పలువురు నాయకులు, అధికారులు మట్లాడారు.**

**ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా):** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని, విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి బహుజనులకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. కలెక్టర్ ఛాంబర్ ఎదుట సాంఘిక సంక్షేమ శాఖ, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని కొనియాడారు. బాలికలకు, స్త్రీలకు విద్యను అందించిన సంఘసంస్కర్త జ్యోతిరావ్ పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, వెనుక బడిన తరగతుల సంక్షేమ, సాధికార ఇంచార్జ్ అధికారి షేక్ షాహిద్ బాబు, బీసీ కార్పొరేషన్ ఏఈఓ కె. రాజేంద్ర బాబు, బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.కొండలరావు పాల్గొన్నారు. మచిలీపట్నం మాచవరం సెంటర్‌లోని పూలే విగ్రహానికి మచిలీపట్నం నియోజకవర్గం బిసి సెల్ అద్యక్షులు గోకుల శివ అధ్వర్యంలో మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నారాయణరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్, పామర్రు టిడిపి ఇంఛార్జి వర్ల కుమార్ రాజా, గోపు సత్యనారాయణ, యశ్వంత్ వర్మ పాల్గొన్నారు. **గుడివాడ:** స్థానిక టిడిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు గోవాడ శివ, సర్పంచ్ కాకరాల సురేష్, మాజీ కౌన్సిలర్ శొంఠి రామకృష్ణ పాల్గొన్నారు. స్థానిక శరత్ థియేటర్లోని వైసిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, జడ్పిటిసి జి రామకృష్ణ పాల్గొన్నారు. వెనిగండ్ల రాము కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుడివాడ మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ టీ.వీ. రంగారావు మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. **గుడ్లవల్లేరు:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్, కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** మండల పరిషత్ కార్యాలయంలో ఏపీవో టి.వెన్నెల పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో ఎంపీడీవో జిఎస్వి శేషగిరిరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సాంబశివరావు పాల్గొన్నారు. **చల్లపల్లి:** జ్యోతిరావు పూలే చిత్రపటానికి వైసిపి మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని) పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నజరానా, ఎంపీటీసీలు మోపిదేవి ద్వారకానాథ్, నూకల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు ఫణి పాల్గొన్నారు. **పెదపారుపూడి:** మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి మండల పరిషత్ అధ్యక్షులు గోగం సురేష్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వి.నాగభూషణం పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ఉయ్యూరు:** జ్యోతిరావు పూలేకు టిడిపి మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, లచ్చన్న సేవాసమితి అధ్యక్షుడు కాగిత కొండ నివాళులర్పించారు. **అవనిగడ్డ:** వైసీపీ కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, లంకమ్మ అమ్మవారి టెంపుల్ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు, మాజీ సర్పంచ్‌లు నలుకుర్తి పృధ్వి రాజు, సైకం బాబురావు పాల్గొన్నారు. గాంధీ క్షేత్రంలో టిడిపి కార్యాలయం వద్ద జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాచవరపు ఆదినారాయణ, బండి రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దొంగల సుమతీదేవి, ఎంపీడీవో ఎం మరియాదేవి, ఈవోపీఆర్డి పి శైలజ కుమారి పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్రా'పై సిబ్బందికి శిక్షణ

**ప్రజాశక్తి-మొవ్వ:** 'ఆడుదాం ఆంధ్రా' ద్వారా గ్రామస్థాయి నుంచి ప్రతిభగల క్రీడాకారులను గుర్తించేందుకు డిసెంబర్ 15 నుంచి నిర్వహించే పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి మండలానికి గుర్తింపు తీసుకురావాలని మొవ్వ ఎండిఓ జి సుధాప్రవీణ్ పిలుపునిచ్చారు. మొవ్వ మండలంలో కూచిపూడి క్లస్టర్ పరిధిలోని కూచిపూడి, పెదపూడి, అయ్యంకి, పెడసనగల్లు,భట్ల పెనుమర్రు, సచివాలయాలలోని సచివాలయాల సిబ్బందికి, వాలంటీర్లకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు మంగళవారం శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో వివిధ రకాల క్రీడలపై అవగాహనతో పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎండిఓ మాట్లాడుతూఎంపిక చేసిన క్రీడల్లో ఆసక్తిగల క్రీడాకారులు అందర్నీ నమోదు చేసుకుని వారిలో గల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదగటానికి సహకారం అందించాలని దీనికోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.

## బాల్య వివాహాల నివారణపై ర్యాలీ

**ప్రజాశక్తి-పెదపారుపూడి:** బాల్య వివాహాలను నిరోధించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ర్యాలీని ప్రారంభించారు. మహిళలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేయాలని, మహిళల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, ఎంఈఓ శ్రీనివాసరావు, ఏపిఎం వసంతరావు మండల సచివాలయ కన్వీనర్ జాజుల చిన్నారి పాల్గొన్నారు.

## ఓటు హక్కు కలిగి ఉండాలి

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్:** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటుహక్కు కలిగి ఉండాలని ఎంపీపీ నగేష్ అన్నారు.మండల కేంద్రమైన బాపులపాడులో మంగళవారం ఓటు హక్కు ప్రాధాన్యంపై డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ కూడలి వద్ద మానవహారం నిర్వహించి నాలుగు రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సర్వార్ధంగా ఎంపీపీ నగేష్ మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. దేశాభివద్ధి ఓటరుపై ఆధారపడి ఉందని, ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరు ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ఎన్నికల సంవత్సరంలో అడుగు పెడుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు కలిగి ఉండాలని పేర్కొన్నారు. కొత్తగా ఓటరు నమోదుతో పాటు మార్పులు, చేర్పులు, సవరణల కోసం సంబంధిత బీఎల్‌వోలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు రోజులతో పాటు ఎవరైనా దరఖాస్తులు చేసుకోలేకపోతే తమ గ్రామాల బీఎల్‌వోలకు ఫారాలు నింపి అందజేయవచ్చని తెలిపారు.ఓటు హక్కు పొందటంతో పాటు దాని పవిత్రతను కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.జోగేశ్వరరావు,బూత్ లెవెల్ అధికారులు,రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

## '30న దళిత శంఖారావాన్ని విజయవంతం చేయాలి'

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** ఈ నెల 30వ తేదీన విజయవాడలో జరిగే దళిత శంఖారావాన్ని విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని, గత ప్రభుత్వంలో దళితుల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టగా ఈనాటి వైసిపి ప్రభుత్వం అనేక పథకాలు రద్దు చేసింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి దళితులను చిన్నచూపు చూస్తూ ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, దిరిశం బాలకోటయ్య, మేడికొండ విజయ్, గుంటూరు వినయ్, తండు గంగాధర్, మెగావత్ గోపి, మండల్ రామ్మోహన్రావు, తోమాటి ప్రసాద్ పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో 'జగనన్నకు చెబుదాం'

**ప్రజాశక్తి-పమిడిముక్కల:** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని ప్రజా శ్రేయస్సు కోసం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని నవరత్నాలను ప్రవేశపెట్టి మంచి పనులు అందిస్తున్నారని కృష్ణాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ అన్నారు. మంగళవారం పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం గ్రామంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జగనన్న సంక్షేమ ఫలాలు గురించి మాట్లాడారు. కృష్ణాపురం గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, తాగునీరు విద్యుత్ రోడ్ల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ

కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, బండపల్లి శ్యామ్, ప్రసాద్, జగన్, యార్లగడ్డ శివ పాల్గొన్నారు.

## కోడూరులో 'పల్లెకు పోదాం'

**ప్రజాశక్తి-కోడూరు:** పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మంగళవారం కోడూరు రెండవ సచివాలయంలో నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ శ్రీనివాసరావు అధ్యక్షతన పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా సంక్షేమ పథకాలు సంబంధించిన డిస్ప్లే బోర్డును స్థానిక ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు.

అనంతరం వైసిపి ప్రభుత్వం చేపడుతున్న పల్లెకి నిద్ర కార్యక్రమాన్ని కష్ణాపురం గ్రామంలో నిర్వహించారు. ముందుగా కోడూరు ప్రధాన సెంటర్లో వైఎస్ఆర్సిపి జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షులు పరిశె మాధవరావు ఎగరవేశారు. ఈ సందర్భంగా కోడూరు మండల సచివాలయాల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్లెకి నిద్ర కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని కష్ణాపురం గ్రామంలో నిర్వహించడం జరిగిందని కోడూరు మండలంలో ఈ కార్యక్రమం బుధవారం చివరి రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఇంకొల్లు మురళీకష్ణ, ఎంపిటిసి సభ్యులు బడే హేమగంగాధర్రావు, తిమ్మన వెంకట నాంచారయ్య, మాజీ కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, జిల్లా రైతు నాయకులు కొండవీటి వీర వెంకట నారాయణరావు, బిసి సెల్ కన్వీనర్ లంకే రవి, బండే నాగరాజు పాల్గొన్నారు.

## 30న సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి కె.దిలీప్ ప్రసన్న బాబు తెలిపారు. ఎంపికైన జట్లు డిసెంబర్ 9,10 తేదీల్లో శ్రీకాకుళంలో జరుగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్షిప్, రాష్ట్ర జట్ల ఎంపికల్లో పాల్గొంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 30వ తేదీ ఉదయం 8 గంటలకు జన్మదిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీతో పాటు నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

## చిన్నారికి ఎఒఐలో అత్యుత్తమ చికిత్స

డాక్టర్ సాయికృష్ణ

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ :** ఆక్యుట్ ల్యుకేమియా (ఎఎల్ఎల్)తో బాధపడుతున్న రెండు సంవత్సరాల చిన్నారికి అత్యుత్తమ వైద్యం అందించి, పూర్తి ఆరోగ్యంగా ఉండేలా కృషి చేసినట్టు కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఎవోఐ) మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ సాయికృష్ణ కొల్లూరు తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు. ఆక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియాతో బాధపడుతున్న రెండు సంవత్సరాల చిన్నారి తరచుగా జర్వరం, శ్వాస ఆడకపోవం వంటి సమస్యలు ఎదుర్కొంటోంది. తమ హాస్పటల్‌కు రావడంతో ప్రాథమిక పరీక్షల్లో తెల్ల రక్తకణాల సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్, రక్తహీనత వంటి సమస్యలు ఆందోళనకు దారితీశాయని అన్నారు. వెంటనే ఇంటెన్సివ్ కేర్‌లో చేర్చించి చికిత్సను అందించినట్లు తెలిపారు. తమ హాస్పటల్‌లోని ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో కీమోథెరపీలో ఉంచినట్లు తెలిపారు. ఒక నెల పాటు చికిత్సను అందించిన తరువాత వ్యాధి నియంత్రణలోకి వచ్చిందని తెలిపారు. ఆక్యూట్ లింపోబ్లాస్టిక్ లుకేమియా చిన్న పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుందని తమ వద్ద అత్యుత్తమ చికిత్స కారణంగా వ్యాధి పూర్తిగా నయమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి రీజనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ నుండి కొత్త బైక్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ప్రముఖ మోటార్ సైకిల్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన అడ్వెంచర్ మోటార్ సైకిల్ కొత్త హిమాలయన్ పేరుతో రూపొందించి ఆవిష్కరించినట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి కె.విశ్వ తెలిపారు. నగరంలోని సంస్థ డీలర్ షిప్‌లో మాట్లాడుతూ దీని ధర రూ.2.69 లక్షలుగా నిర్ణయించారని, ఇది ప్రారంభ ఆఫర్ అని, డిసెంబరు 31వ తరువాత ధరలు పెరగనున్నాయని తెలిపారు. కొత్త హిమాలయన్ మూడు వేరియంట్లలో లభ్యమవుతుందని ఇది కాజా బ్రౌన్, సాల్ట్, బ్లూ రంగుల్లో లభ్యమవుతుందన్నారు. కొత్త హిమాలయన్ 451 సిసి లిక్విడ్ కూల్డ్ ఇంజన్‌తో లభ్యమవుతుందన్నారు. వివరాలకు రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్‌షిప్ వద్ద తెలుసుకోవచ్చని తెలిపారు.

## దుర్గమ్మకు బంగారు ఆభరణాలు

బంగారు బొట్టును విరాళంగా ఇస్తున్న ట్రస్టు బోర్డు సభ్యురాలు మాధవీ కృష్ణ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయానికి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు బచ్చు మాధవీ కష్ణ స్నేహితులు విశాఖపట్నం వాస్తవ్యులు సత్యనారాయణ రెడ్డి విజయ దంపతులు శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 20.8 గ్రాముల బరువు గల బంగారు రాళ్ళ బొట్టు, 15.8 గ్రాములు బరువు గల బంగారు నత్తు, 10.7 గ్రాములు బరువు గల బులాకీలను ట్రస్ట్ బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కష్ణ దంపతుల ద్వారా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావుని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వీరికి శ్రీ అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి వారు అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

# నేటి నుండి జాతీయ టిటి టోర్నీ

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ నుండి డిసెంబరు 5వ తేదీ వరకు 4వ నేషనల్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం నందు నిర్వహించనున్నట్లు ఎపి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.ఎస్. ప్రకాశరావు తెలిపారు. పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలకు కాంపిటీషన్ మేనేజర్‌గా టేబుల టెన్నిస్ ఫెడరేషన్ నుండి గణేశన్ వ్యవహరిస్తారని తెలిపారు. పోటీల నిర్వహణకు ఇండోర్ స్టేడియంలో 20 టేబుల్స్ ఏర్పాటుచేశామని అన్ని వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. 1788 ఎంట్రీలు వచ్చాయని, తెలిపారు. ప్రారంభ సభ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు హాజరవుతారని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి పి.విశ్వనాథరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రకాశరావు

## పొత్తుతో నందిగామ ఎంఎల్‌ఎగా పోటీకి సిద్ధం

### జనసేన ఇన్‌ఛార్జి రమాదేవి

మాట్లాడుతున్న రమాదేవి

**ప్రజాశక్తి- నందిగామ :** జనసేన-టిడిపి పొత్తులో భాగంగా అధిష్టానం ఆదేశిస్తే నందిగామ నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు జనసేన పార్టీ నందిగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తంబళ్లపల్లి రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ జనసేనను నియోజకవర్గంలో నిర్మాణాత్మకంగా బలోపేతం చేసి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని ప్రతి గ్రామం తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా పోరాడుతున్నామని తెలిపారు. కృష్ణా నది, మున్నేరు ఉపనదులు నందిగామకు కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ ప్రజలకు మంచినీటి సమస్య పట్టి పీడిస్తుందన్నారు. తాగడానికి గుక్కెడు నీరు అందక మినరల్ వాటర్ కొనుక్కొని తాగుతున్నారని, ఇప్పటికే ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు బాధపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నందిగామ నియోజకవర్గంలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నా స్థానిక ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్ రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో సుబాబుల్ పేపర్ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఆటోనగర్ పూర్తిగా అటకెక్కిందన్నారు.

## పాడి రైతు సంక్షేమమే ధ్యేయం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** పాడి రైతు సంక్షేమం మన మతం అలుపెరగని సేవే మన అభిమతం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వేదాద్రి ఎంపిఎను కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ మేలు జాతి సెమెన్ సబ్సిడీపై 50 కే అందిస్తున్నట్లు, క్యాల్షియం, మినరల్ మిక్చర్, పశుదాణా వాడుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. పాలసేకరణ ధర 10 వెన్నశాతానికి రూ.100లు ఇవ్వటమే తన లక్ష్యమని పాలరైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కష్ణా మిల్క్ యూనియన్ బోర్డు డ్కెరెక్టర్లు ఎన్.నాగేశ్వరరావు, చెరుకూరి లవయ్య, కష్ణామిల్క్ యూనియన్ ట్రస్ట్ సభ్యులు ఇంజం రామారావు, మేనేజర్ వి.వి.సంపత్ కుమార్, పాలసంఘ అధ్యక్షులు పసుమర్తి యాదగిరిరావు, సంఘ పాలకవర్గ సభ్యులు, సూపర్ వైజర్లు కె.వి.రమణ, ఏం.రాంబాబు, సెమెన్ వర్కర్ కోటేశ్వరరావు, సంఘ వేతన కార్యదర్శి కె.పార్వతి, పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

## 29,30 తేదీల్లో రాష్ట్ర స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్

మాట్లాడుతున్న అపర్ణ

**ప్రజాశక్తి - భవానీపురం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (అప్‌కాస్ట్) ఆధ్వర్యంలో 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి ఈవెంట్-2023ను ఈనెల 29, 30 తేదీలలో గుంటూరు జిల్లా, వడ్డేశ్వరంలోని కె.ఎల్. డీమ్డ్ టు బి యూనివర్శిటీలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సభ్య కార్యదర్శి డా. వై. అపర్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం భవానీపురంలోని సైన్స్ సెంటర్ (అప్‌కాస్ట్)లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్‌కాస్ట్ సభ్య కార్యదర్శి డా. వై.అపర్ణ మాట్లాడుతూ నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ అనే కార్యక్రమాన్ని నేషనల్ కౌన్సిల్ పర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ శాఖ జాయింట్ సెక్రటరీ సూర్యనారాయణ

**ప్రజాశక్తి - వన్‌టౌన్**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దేవాదాయ శాఖ జాయింట్ సెక్రటరీ సూర్యనారాయణ దంపతులు మంగళవారం అమ్మవారిని దర్శించుకొని వేదపండితుల వేదాశీర్వచనం పొందారు. అనంతరం కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు వీరికి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు. అనంతరం వీరు కార్తీక మాసము సందర్భంగా సాయంత్ర సమయంలో నటరాజ స్వామీ ఆలయము ప్రక్కన జరుగుచున్న ఊంజల్ సేవ (దీపారాధన సేవ)లో పాల్గొని దీపాలు వెలిగించారు. ఆలయ కార్యనిర్వాహనాధికారి వారు దేవాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్పతో కలిసి మల్లేశ్వరాలయం పనులను పరిశీలించి సూచనలిచ్చారు. పనులు త్వరగా పూర్తి చేసి త్వరగా శివాలయం నందు స్వామి వారి దర్శనం కల్పించుటకు చర్యలు తీసుకొనవలసినదిగా అధికారులకు తెలిపారు.

## ఆలయంలో ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానంలో అమ్మవారి దర్శనం చేసుకొనుటకు విచ్చేయు భక్తుల క్యూ లైన్‌లు, మరియు క్యూ లైన్‌ల నందు భక్తులకు అందుచున్న త్రాగు నీరు, శానిటేషన్ తదితర పనులను కార్య నిర్వహ ణాధికారి మంగళ వారం పర్యవేక్షించారు. అనంతరం చీరలు స్వీకరించు కౌంటర్, తదితరములను క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం మరియు మెరుగైన చర్యల కొరకు సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.

క్యూ లైన్లను పరిశీలిస్తున్న ఇఓ రామారావు

## మధుమేహం బాధితులకు ప్రత్యేక యాప్

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ :** మధుమేహం ఉన్న వ్యక్తులు వారి స్మార్ట్ ఫోన్‌లలో వారి గ్లూకోజ్ డేటాను చూసుకునేందుకు వీలుగా అబాట్ గ్లోబల్ హెల్త్ కేర్ సంస్థ ఫ్రీ స్టైల్ యాప్‌ను రూపొందించినట్లు అబాట్ డయాబెటిక్ కేర్ జనరల్ మేనేజర్ కళ్యాణ్ సత్తార్ ఒక ప్రకటనలో తెలిపారు. డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు తమ మధుమేహాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఫ్రీ స్టైల్ లిబ్రేలికంగ్ యాప్ ఇది సెన్సార్‌తో అనుసంధానించబడిందన్నారు. ఇది ఖచ్చితంగా గ్లూకోజ్ పరిమాణాన్ని తెలియ చేస్తుందన్నారు. ఈయాప్ ద్వారా గ్లూకోజ్ సమాచారాన్ని తెలుసుకుని వైద్యుల వద్ద చికిత్స తీసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అబాట్ యొక్క ఫ్రీ స్టైల్ లబ్రే సిస్టమ్ మధుమేహం ఉన్న వ్యక్తులు వారి గ్లూకోజ్ స్థాయిలను ఎలా కొలుస్తారో మార్చడానికి రూపొందించబడిందన్నారు. చివరికి మెరుగైన ఆరోగ్య ఫలితాలను సాధించడంలో వారికి సహాయపడుతుందన్నారు. సిస్టమ్ గ్లూకోజ్ స్థాయిలను సెన్సార్ ద్వారా రీడ్ చేస్తుందన్నారు. దీనిని 14 రోజుల వరకు మోచేతికి పైన వెనుక భాగంలో ధరించవచ్చని తెలిపారు.

## ప్లాటినం ఆభరణాలకు ఆదరణ

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** రానున్న వివాహ, శుభకార్యాలు సందర్భంగా ప్లాటినమ్ ఆభరణాలకు ఆదరణ పెరగడంతో పీజిఐ ప్లాటినం లవ్ బ్యాండ్లను ప్రత్యేకంగా తీసుకువచ్చినట్లు ప్లాటినమ్ పీజీఐ స్టోర్ మేనేజర్ కె.ఈశ్వర్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా వివాహాల సందర్భంగా భార్య, భర్తల మధ్య ప్రేమాను బంధాలకు ప్రతీకగా ప్లాటినం లవ్ బ్యాండ్లకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. బంగారం కంటే ప్లాటినం 30 రెట్లు అధికమని అందుకే ఎక్కువ మంది ప్లాటినం బ్యాండ్లకు ఎక్కువగా ఆదరణ చూపుతున్నారని, మార్కెట్లో కూడా వీటికి అధికంగా ఎక్కువ మంది ఇష్టపడుతున్నారని తెలిపారు. ప్లాటినం లవ్ బ్యాండ్లు నగరంలోని ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లోనూ అలాగే అన్ని రకాలైన జ్యూయలరీ షోరూమ్‌లలోనూ లభ్యమవుతాయని తెలిపారు.

## పాదయాత్ర ప్రశంసనీయం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** సిఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోసారి గెలవాలని, మరలా వైసిపి అధికారంలోకి రావాలని, జగనే రావాలి - జగనే కావాలి అనే నినాదంతో విజయనగరం జిల్లా ఎస్.కోట నుండి తిరుపతి వరకు వందలాదిమంది కార్యకర్తలు, అభిమానులతో పాదయాత్రచేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరు రఘురాజు కృషి అభినందనీయమని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస కుమార్ ప్రశంసించారు. ఎమ్మెల్సీ రఘురాజుకు సంఘీభావంగా గన్నవరం నియోజకవర్గం గూడవల్లి నుండి నిడమానూరు వరకు పాదయాత్రలో ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ యాత్రలో వైఎస్సార్ పార్టీ నాయకులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, పొదిలి చంటిబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రఘురాజును అభినందిస్తున్న వైసిపి నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.